క్లుప్తంగా

ధనుర్మాస పూజలు


కుమరాంలో పూజలందుకుంటున్న లక్ష్మీనరసింహస్వామి

జామి: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ వద్ద వేంకటేశ్వర స్వామి, కుమరాంలో లక్ష్మీనర సింహస్వామి, ఎ.ఆర్.పేటలో వేణు గోపాలస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల అర్చకులు స్వామివార్లను విశిష్టంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివార్లను దర్శించుకున్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ


గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న ధీర ఫౌండేషన్ సభ్యులు

గుర్ల: నిరుద్యోగులు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన పుస్తకాలను ధీర ఫౌండేషన్ అధ్యక్షుడు బొత్స సందీప్ జిల్లాలోని 52 శాఖా గ్రంథాలయాలకు అందజేస్తున్నారని ఆఫౌండేషన్ సభ్యుడు గంటా సతీష్ తెలిపారు. మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయం లైబ్రేరియన్ రామారావుకు పోటీ పరీక్షల పుస్తకాలను శనివారం అందజేశారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ గ్రంథాలయానికి ఇంకా ఏమైనా పుస్తకాలు అవసరం ఉంటే తెలియజేస్తే వాటిని ధీర ఫౌండేషన్ అందించడానికి సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఆ ఫౌండేషన్ సభ్యులు ఇజ్జిరోతు ప్రసాద్, రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి ధన్యవాదాలు


కేంద్ర మంత్రి రూపాలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న రెడ్డి పావని

పూసపాటిరేగ: విజయనగరం జిల్లా మత్స్యకారులకు ఎంతో మేలు చేసేలా చింతపల్లి తీరంలో శాశ్వత ఫిషింగ్ జెట్టీని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని ధన్యవాదాలు తెలిపారు. సాగర్ పరిక్రమ్ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి సందర్శనకు శనివారం జిల్లాకు వచ్చిన మంత్రిని ప్రత్యేకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు.

తాగునీటి బోరు ప్రారంభం


తాగునీటి మోటారు బోరును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట: స్థానిక సుందరయ్య కాలనీలో మండల పరిషత్ నిధులు రూ.1.50 లక్షలతో ఏర్పాటు చేసిన తాగునీటి మోటార్ బోరును ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శనివారం ప్రారంభించారు. తాగు నీటి నిల్వకు ట్యాంక్, ట్యాపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు, సర్పంచ్ సంతోషికుమారి, ఎంపీటీసీ ధారగిరి, వార్డు సభ్యులు బర్సో, సూరిబాబు తదతరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు


అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

శృంగవరపుకోట: స్థానిక పందిరప్పన్న జంక్షన్‌లోని కల్వర్టు వద్ద విశాఖ –అరకు రోడ్డును ఆనుకుని ఉన్న పుణ్యగిరి గెడ్డ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు శనివారం అడ్డుకున్నారు. ఆక్రమణల వార్త బయటకు రావడంతో శుక్ర వారం ఆగెడ్డను పరిశీలించిన తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్వేయర్, వీఆర్ఓలు, వీఆర్ఏలను వెంటబెట్టుకుని శనివారం మళ్లీ గెడ్డను పరిశీలించి ఆక్రమణలను నిర్ధారించారు. నిర్మించిన పునాదులను కూల్చే యాలని సిబ్బందిని ఆదేశించారు. సదరు స్థలం ప్రభుత్వా నిదని, ఆక్రమించిన వారు శిక్షార్హులని హెచ్చరిస్తూ బోర్డు ఏర్పాటు చేశారు.

ఊరూరా.. పింఛన్ల పండగ

- పండగ వాతావరణంలో పెన్షన్ పెంపు ఉత్సవాలు
- పెంచిన పెన్షన్‌లతో పాటు నూతన పింఛన్ల పంపిణీ


గజపతినగరం: కెంగువలో వృద్ధుడికి పింఛన్ డబ్బులు అందజేస్తున్న జెడ్పీటీసీ తవుడు

గజపతినగరం: వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా నూతనంగా మంజూరైన పింఛన్లతో పాటు పెంచిన పింఛన్ల పంపిణీ గ్రామాల్లో పండగ వాతావరణంలో కొనసాగుతోంది. కెంగు వ గ్రామ సచివాలయం పరిధిలో 356 మందికి పింఛన్ డబ్బులను జెడ్పీటీసీ గార తవుడు శనివారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇచ్చిన మాటప్రకారం సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పింఛన్‌ను రూ.3 వేలకు పెంచారన్నారు. కెంగువ సర్పంచ్ కొండల సూరప్పడు, ఎంపీటీసీ కొండల సునీ త, తుమికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాథ రావు, వైఎస్సార్ సీపీ నాయకులు లెంక గణేష్, మజ్జి రామకృష్ణ, గుడివాడ కృష్ణ, మండల రమేష్, మిత్తిరెడ్డి గౌరి తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఏపీలోనే రూ.3 వేల పింఛన్

వేపాడ: దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అవ్వా,తాతలు, వితంతువులు, దివ్యాంగులకు సామాజిక పింఛన్‌ను మన ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.3 వేలు అందిస్తున్నారని పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అన్నారు. నూతనంగా మంజూరైన, పెంచిన పింఛన్లను సోంపురంలో సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ సత్యనారాయణ, పెదకృష్ణారాజపు రంలో సర్పంచ్ జగ్గుబాబు లబ్ధిదారులకు శనివారం అందజేశారు. సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పింఛన్లు మంజూరు

బొండపల్లి: పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా సామాజిక భద్రత పింఛన్లను మంజూరు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీ టీసీ రాపాక సూర్యప్రకాశరావు అన్నారు. మండలంలోని గొట్లాం గ్రామంలో మండల స్థాయిలో నూతనంగా మం జూరైన, పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా వా రు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చిన వారికే పింఛన్లు మంజూరు చేసేవారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, వైస్ ఎంపీపీ మీసాల సరోజిని, గొట్లాం పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ మహంతి రమణ, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు మీసాల తులసీరాం, సర్పంచ్ మండా ఆదిలక్ష్మి, జేసీఎ స్ మండల ఇన్‌చార్జి పల్లి రఘు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.


చీపురుపల్లిరూరల్: పెదనడిపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


చీపురుపల్లిరూరల్: గుణిదాం గ్రామంలో బుద్ధి మాంద్యం చిన్నారికి పింఛన్ అందజేస్తున్న ఎంపీటీసీ శ్రీనివాసరావు తదితరులు


లక్కవరపుకోట: కొత్తపాలెంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, తదితరులు


బొండపల్లి: గొట్లాంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు


ఎల్.కోట: సీతారామపురంలో పింఛన్ పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ వరలక్ష్మి

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు...

చీపురుపల్లిరూరల్: అవ్వ,తాతలు, వితంతవుల, దివ్యాంగులకు పింఛన్‌ను రూ.3 వేలకు పెంచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట నిలబెట్టుకున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని పెదనడిపల్లి, నిమ్మవలస పంచాయతీ గుణిదాం గ్రామంలో లబ్ధిదారులకు శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న జగన్ మో హన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, ఎంపీటీసీలు, నాయకులు అధికార్ల శ్రీనివాసరావు, రేగాన ఆదినారాయణ, రేవల్ల సత్తిబాబు, మంగళగిరి శ్రీనివాసరావు, గడి రామునాయుడు, ప్రభాత్‌కుమార్, కృష్ణారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

లక్కవరపుకోట: పేద ప్రజల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, ఇతర నాయకులు అన్నారు. మండలంలోని సీతారామపురం సచివాలయం పరిధిలో జెడ్పీటీసీ వరలక్ష్మి, కొత్తపాలెం,జమ్మాదేవిపేట తదితర గ్రామాల్లో ఎంపీ పీ శ్రీనివాసరావు లబ్ధిదారులకు శనివారం సామాజిక పింఛన్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ మాట ఇస్తే, ఎంత కష్ట మెచ్చినా వెనుదిర గని వ్యక్తి అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ రూ.3 వేలకు పెంచిన జగన్‌ను అవ్వా,తాతలంతా ఆశీర్వదించాలని కోరారు.

కొత్తవలస మండలంలో..

కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి సచివాలయం వద్ద ఎంపీడీఓ వై.పద్మజతో కలిసి వైఎస్సార్‌సీపీ నాయకులు మదినా లక్ష్మి, మదినా అప్పలరమణ, పి.ఎస్.ఎన్. పాత్రుడు పింఛన్లు పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


కొత్తవలస: కంటకాపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ పద్మజ, నాయకులు


వేపాడ: సోంపురంలో వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ గంగరాజు, ఎంపీటీసీ సత్యనారాయణ

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలి


పాటూరులో నిర్మాణం పూర్తయిన ఇంటిని పరిశీలిస్తున్న అధికారులు

వేపాడ: ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలకు సంబంధించి నిర్మాణాలను ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్ డేలో భాగంగా పాటూరులో శనివారం గృహ నిర్మాణాలను పరిశీలించారు. సొంత స్థలాలు ఉన్న వారికి 55 ఇళ్లు, జగనన్న లేఅవుట్‌లో 18 ఇళ్లు మంజూరు కాగా 65 నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. వలంటీర్లు, సచివాలయ ఇంజినీరింగ్ అసి స్టెంట్లు లబ్ధిదారులను చైతన్య పరిచి మిగిలిన గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈఓ పీఆర్డీ ఉమ, పంచాయతీ ఉప సర్పంచ్ రమణమూర్తి, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, ఏపీఓ ఆదిలక్ష్మి, గృహ నిర్మాణశాఖ ఏఈ అప్పలనాయుడు, వలంటీర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సహాయం


బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, వంటపాత్రలు అందజేస్తున్న నాయిలు

చీపురుపల్లిరూరల్: మండలంలోని గత్సలవలస గ్రామంలో శుక్రవారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదం లో బిల్లాన భద్రయ్య పూరిల్లు పూర్తిగా దగ్ధమయ్యింది. ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఆ కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ మండ ల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసునాయుడు శనివారం పరామర్శించారు. బాధి త కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు, వంటపాత్రలు, అలాగే తహసీల్దార్ సురేష్ సమ కూర్చిన బియ్యం ప్యాకెట్‌ను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం అందేలా ప్రయత్నం చేస్తామన్నారు. స్థానిక నాయకులు జమ్ము సునీల్, తవుడు, రేవల్ల సత్తిబాబు, మంగళగిరి శ్రీనివాసరావు, సిమ్మాల అప్పన్న, పిసిని మహేష్, అప్పలనాయుడు, ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన గోవింద నామస్మరణ


నగర సంకీర్తన చేస్తున్న గోవింద భక్తులు

విజయనగరం టౌన్: వికాస తరంగిణి ఆధ్యాత్మిక సేవా సంస్థ దాసన్నపేట శాఖ ఆధ్వర్యంలో యువ వికాస్ సభ్యుల నేతృత్వంలో శనివారం ఉదయం గోవింద మాలధారణ చేసిన భక్తులు నగర సంకీర్తన చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో నగర సంకీర్తన నిర్వహించి, భక్తిభావాన్ని పెంపొందించారు. కార్యక్రమంలో గువ్వల రవికుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం రేపు

బొండపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం సోమ వారం నిర్వహించ నున్నట్లు ఎంపీపీ చల్లా చలంనాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు మండల పరిషత్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

అభివృద్ధి పనులపై సమీక్ష


అధికారులతో సమీక్షిస్తున్న మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ

వేపాడ: మండలంలో అభివృద్ధి పనులు, తదితర అంశాలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మీ నారాయణ వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్షించారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింట కుళాయి ల ఏర్పాటు పనులు, ఇళ్ల నిర్మాణాలపై ఆరా తీశారు. ఏయే గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి.?ఎంతమంది వేతనదారులు పనులకు హాజరవుతున్నారని సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా ఆతవ గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో అందించిన వైద్యసేవలపై వైద్యాధికారులను ఆరా తీశారు. ఈఓపీఆర్డీ ఉమ, వెలుగు, ఉపాధి వైద్య, విద్యం, గృహ, విద్యుత్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే పరమావధి

- పింఛన్ల పంపిణీలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు


పింఛన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): ప్రజాసంక్షేమమే పరమావధిగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, ఆయన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. పెన్షన్ల పెంపు ఉత్సవాల్లో భాగంగా గరివిడి మండలంలోని శివరాం సచివాలయం పరిధి లో లబ్ధిదారులకు సామాజిక పింఛన్ల డబ్బులను శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకున్నారని, ప్రతీ పేద కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక పథకాలను రూపొందించి అమలు చేశారన్నారు. ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ పెన్షన్ కానుకను రూ.3 వేలుకు పెంచారన్నారు. శివరాం గ్రామంలోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 99 పింఛన్లు మంజూరయ్యాయని, ప్రతీ నెల గ్రామంలో పింఛన్‌దారులకు రూ.12.69 లక్షలు పంపిణీ చేస్తున్నామన్నారు. నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రూ.73 లక్షలతో పాఠశాలలను అభివృద్ధి చేశామని చెప్పారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో శివరాం గ్రామ ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల రూపంలో రూ.15 కోట్లు అందించామన్నారు. ఈ ప్రాంతానికి తోటపల్లి కాలువ ద్వారా సాగునీటిని అందించామని, వ్యవసాయ రంగానికి విద్యుత్ సమస్య లేకుండా కోనూరులో సబ్‌స్టేషన్ నిర్మించామని, ఇటీవల వెదుళ్లవలసలో రూ.3 కోట్లుతో మరో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామని తెలిపారు.

జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేది...

గత టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ మంజూరు కావాలంటే జన్మభూమి కమిటీలు, టీడీపీ కార్యకర్తల చుట్టూ తిరగాల్సి వచ్చేదని గుర్తుచేశారు. దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా నాడు టీడీపీ పాలకులు పాలన సాగించారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులందరికీ పింఛన్లు, సంక్షేమ పథకాలు అందుతు న్నాయని, సిఫార్సులతో పని లేదని, లంచాలకు తావులేదని అన్నారు. వృద్ధులు,వితంతవులు, దివ్యాంగులకు అండగా నిలవాలనే ఆలోచనతో దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం జగన్ రూ.3వేలు పింఛన్ అందిస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకునేందుకు ఇదివరకు ఉన్న వ్యయ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచి పేద కుటుంబాలకు భరోసా కల్పించారన్నారు. ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై ఎల్లో మీడియా నిత్యం చేసే దుష్ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు హితువు పలికారు. ఎన్నికల సమ యం సమీపిస్తుండడంతో గ్రామాల్లోకా టీడీపీ నాయకులు వచ్చి మాయమాటలు చెబుతారని, వారి మాటలకు మోసపోవద్దని సూచించారు.స్థానిక సర్పంచ్ గవిడి విజయ, ఎంపీటీసీ గవిడి లక్ష్మి, నాయకులు గవిడి శ్రీధర్‌బాబు,గవిడి దాలినాయుడు, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు,ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొణిశ కృష్ణంనా యుడు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, పీఏసీఎస్‌ల అధ్యక్షులు ఎలకల అప్పలనాయుడు, లెంక శ్రీరాము లు, జేసీఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్, పలు పంచాయతీల సర్పంచు లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామాల్లో అయోధ్య అక్షతల పంపిణీ


గరివిడి మండలం దుమ్మెదలో అయోధ్య అక్షతలు,కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రీరామ భజనమండలి సభ్యులు


వేపాడ రామాలయంలో జెడ్పీటీసీ అప్పారావు, గ్రామపెద్దలకు అయోధ్య అక్షతలు అందజేస్తున్న సమరసత సేవాసంస్థ సభ్యులు


వేపాడ: అయోధ్య రామమందిరం ప్రతిష్ఠ నేపథ్యంలో బాలరాముడిని పూజించిన అక్షతలను సమరసత సేవాసంస్థ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. వల్లంపూడి రామాలయంలో జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, గ్రామపెద్దలకు సమరసత సేవా సంస్థ సభ్యులు అయోధ్య అక్షతలను శనివారం అందజేశారు. గ్రామంలో ఇంటింటికీ వాటిని పంపిణీ చేయాలని, ఈనెల 22న అయోధ్య రామమందిర ప్రతిష్ఠలో పాల్గొనాలని కోరారు.

దుమ్మెదలో..

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని దుమ్మెద గ్రామంలో అయోధ్య అక్షతలను, అయోధ్య రామమందిరం ప్రతిష్టాపన ఆహ్వాన కరపత్రికలను సమరసత సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. శ్రీరామ భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

నవనీత సేవలో శ్రీనివాసుడు

విజయనగరం టౌన్: నవనీత సేవలో శ్రీనివాసుడు శనివారం భక్తులకు దర్శనమిచ్చాడు. స్థానిక టీటీడీ కల్యాణ మంటపం ఆవరణలో కొలువైన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుడు పీవీ నరసింహాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వెన్న, వివిధ రకాల పుష్పాలు, తులసీ దళాలతో అలంకరించారు. అదేవిధంగా అరుంధతీ నగర్‌లో కొలువైనా వైభవ వేంకటేశ్వరస్వామికి ఆలయ అర్చకుడు రాజేష్‌కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో విశిష్ఠ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి నవనీత సేవ చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి, తరించారు.


నవనీత సేవలో టీటీడీ ఆవరణలో కొలువైన స్వామివారు


అరుంధతీనగర్‌లో నవనీత అలంకరణలో దర్శనమిస్తున్న వైభవ వేంకటేశ్వరస్వామి

క్రీడా పోటీలకు సిద్ధం కావాలి

విజయనగరం రూరల్: ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సచివాలయ పరిధిలో నిర్వహించిన ఆడుదాం... ఆంధ్రా క్రీడాపోటీలు విజయవంతమయ్యాయని తెలిపారు. ఈనెల 8న జొన్నవలసలో ఖోఖో పోటీలు, 9న విజయనగరం పట్టణంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 10 నుంచి 12 వరకు మండలంలోని కొండకరకాం గ్రామంలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఆయా క్రీడాంశాల్లో పాల్గొనాలని కోరారు. పోటీలు విజయవంతానికి అధికారులు కృషి చేయాలన్నారు.